Ref: SECT: STOC: 48-22

May 28, 2022

To
The Secretary
BSE Limited
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai - 400 001

To
The Manager,
Listing Department,
National Stock Exchange of India Limited
Exchange Plaza, C-1, G Block, Bandra-Kurla
Complex, Bandra (East), Mumbai – 400 051

Scrip Code: 519552

Scrip Code: HERITGFOOD

Sub: Submission of copies of newspaper advertisement for Audited Financial Results (Standalone & Consolidated) for the quarter and year ended March 31, 2022

Pursuant to Regulation 30 and Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we are enclosing a copy of newspaper advertisement of Audited Financial Results (Standalone & Consolidated) for the quarter and year ended March 31, 2022 published in the Newspaper of Financial Express (all editions), Business Line (all editions), and Andhra Prabha (Hyderabad edition) on May 28, 2022. The same has been made available on the Company's Website at www.heritagefoods.in.

Kindly take the same on record and display the same on the website of your exchange.

Thanks & Regards

For **HERITAGE FOODS LIMITED**

UMAKANTA BARIK
Company Secretary & Compliance Officer
M. No: FCS-6317

Encl: a/a

About the Company:

Heritage Foods founded in the year 1992 is one of the fastest growing Private Sector Enterprises in India, with two business divisions' viz., Dairy and Renewable Energy under its flagship company Heritage Foods Limited and Cattle feed business through its subsidiary, Heritage Nutrivet Limited (HNL). Presently Heritage's milk and milk products have market presence in Andhra Pradesh, Telangana, Karnataka, Kerala, Tamil Nadu, Maharashtra, Odisha, NCR Delhi, Haryana, Uttar Pradesh and Uttarakhand. It has total renewable energy generation capacity of 10.50 MW from both Solar and Wind for captive consumption of its dairy factories.

HERITAGE FOODS LIMITED
CIN : L15209TG1992PLC014332
AN ISO: 22000 CERTIFIED COMPANY
Regd. Off: # 6-3-541/C, Panjagutta, Hyderabad - 500 082. Telangana, INDIA. Tel.: +91-40-23391221, 23391222, Fax: 23326789, 23318090
Email: hfl@heritagefoods.in, Website : www.heritagefoods.in

Firm global trends drive rally in stocks

PRESS TRUST OF INDIA
Mumbai, May 27

THE EQUITY INDICES extended their winning run to a second straight session on Friday, buoyed by robust demand for IT, bank and auto stocks amid a supportive trend overseas. The two-day rally also helped the benchmarks post their second straight weekly advance, in lockstep with a global rebound despite lingering concerns over high inflation and coordinated policy tightening by central banks.

Continuing with the previous session's momentum, the Sensex rallied 632.13 points or 1.17% to settle at 54,884.66. The Nifty jumped 182.30 points or 1.13% to 16,352.45.

Sensex Intra-day, May 27



Nifty50 Intra-day, May 27



Tech Mahindra was the top performer in the Sensex pack, spurting 4.10%, followed by IndusInd Bank, Wipro, Bajaj Finance, M&M, Infosys, L&T and Bajaj Finserv. On the other hand, NTPC, Bharti Airtel, PowerGrid, Tata Steel, Reliance Industries, Asian Paints and Nestle were the laggards, slumping as much as 2.43%.

"Joining the global rally, the investors were in a buying mood following favourable retail earnings in the US. Receding FII selling also provided comfort to the domestic market in bringing down volatility. The RBI's upcoming policy meeting will be a key factor in the market, where they are expected to announce an additional policy rate hike of 25-35 bps," said Vinod Nair, head of research at Geojit Financial Services.

On a weekly basis, the Sensex climbed 558.27 points or 1.02%, while the Nifty gained 86.30 points or 0.53%.

"The recent rebound shows that we are just mirroring the global markets, especially the US and it may continue ahead as well. Besides, upcoming macroeconomic data and auto sales numbers will also be in focus... Meanwhile, we recommend maintaining a positive yet cautious approach and focusing more on stock selection," said Ajit Mishra, VP — research, Religare Broking.

In the broader markets, the BSE midcap jumped 1.69% and the smallcap index gained 1.20%.

Global markets maintained their upward trajectory, with the bourses in Seoul, Shanghai, Tokyo and Hong Kong ending higher. Markets in Europe were also trading in the positive territory in the afternoon trade. Wall Street had ended significantly higher on Thursday.

Sebi tweaks SOP in case of defaults by trading, clearing members

PRESS TRUST OF INDIA
New Delhi, May 27

SEBI ON FRIDAY tweaked the standard operating procedure specifying steps to be taken by the stock exchanges, clearing corporations and depositories for dealing with possible defaults by trading or clearing members. The measures are aimed at protecting the interest of non-defaulting clients of trading members (TMs) or clearing members (CMs) in the likely event of a default.

Under the new framework, within 30 trading days from crystallisation of balances, stock exchanges (SEs) or clearing corporations (CCs) will have to endeavour to settle the claims of maximum number of clients by way of interim measures under their supervision, prior to issuing show cause notice for declaring the TM a defaulter.

The TM is required to be instructed to pay small investors out of available funds and own resources (movable and immovable) under the supervision of the SEs.

Forex reserves rise $4.23 bn to $598 bn

PRESS TRUST OF INDIA
Mumbai, May 27

FOREX RESERVES INCREASED by $4.23 billion to $597.509 billion for the week ended May 20 on the back of a high accretion of core currency assets, according to RBI data. The country's foreign exchange reserves had declined by $2.676 billion to $593.279 billion in the previous reporting week ended May 13.

During the reporting week, the rise in the reserves was mainly on account of an increase in foreign currency assets (FCA), a major component of the overall reserves, and gold reserves, according to weekly data released by the Reserve Bank of India (RBI) on Friday.

FCAs increased by $3.825 billion to $533.378 billion in the week.

Expressed in dollar terms, the FCAs include the effect of appreciation or depreciation of non-US units like the euro, pound and yen held in the foreign exchange reserves.

Gold reserves increased by $253 million to $40.823 billion. The special drawing rights (SDRs) with the International Monetary Fund (IMF) climbed $102 million to $18.306 billion, the RBI said.

India's reserve position with the IMF increased by $51 million to $5.002 billion in the reporting week, the data showed.

CUB Q4 net profit jumps 88%

CITY UNION BANK (CUB) on Friday reported net profit of ₹209 crore for the fourth quarter of FY22 as against ₹111 crore in the corresponding quarter of last fiscal, registering a growth of 88%. Total income of the private sector lender went up by 10% to ₹1,253 crore, compared with ₹1,135 crore.

Gross NPA of the bank stood at ₹1,933 crore at 4.7% to gross advances as compared to ₹1,893 crore (5.11%). Net NPA was at ₹1,191 crore at 2.95% to net advances as compared to ₹1,075 crore (2.97%).

The provision coverage ratio was at 64%. The bank's capital adequacy as per the RBI guidelines on Basel III norms was at 20.85% and tier-1 capital adequacy was at 19.78%, well above regulatory requirements, CUB said in a release.

For the entire fiscal year FY22, the bank's net profit rose by 28.2% to ₹760.17 crore, from ₹592.82 crore in FY21.

—FE BUREAU

...continued from previous page.

IMD extends monsoon onset date by 2-3 days

Global models say precipitation would be suppressed till June 7; progress may be weak

[illegible]

Satellite imagery

[illegible]

"Suppressed precipitation"

"Suppressed precipitation until June 7' is their consensus view which will once again cause maximum day temperatures to shoot up over North-West, Central and parts of Peninsular India until May 31 and slightly lower in intensity over Peninsular India during June 1-7 — thanks to the delayed arrival [illegible]



[illegible]

Monsoon pushed back

[illegible]

WHEAT EXPORT BAN

M.P. traders threaten to move HC as exporters cancel deals

[illegible]

"Need govt intervention"

[illegible]

As Indonesia drags its feet on export norms, palm oil rallies

Jakarta yet to fix domestic market obligations for export houses

[illegible]

Plans ready

[illegible]

Under pressure

[illegible]

Sugar exports may drop to 5.2 mt next season: USDA

[illegible]

Output to decline

[illegible]

Global scenario

[illegible]

ఆంధ్రప్రభ బిజినెస్

బ్యాంకుల్లో మోసాల విలువ
రూ.60,414 కోట్లు

రుణాల మంజూరులోనే మోసం

- 2021-22 ఆర్థిక ఏడాదిలో నమోదు
- మునుపటి ఏడాదితో పోలిస్తే తక్కువే
- అత్యధిక మోసాలు ప్రైవేట్ బ్యాంకుల్లోనే
- 5,334 కేసులు నమోదు
- మోసాల విలువ రూ. 40,282 కోట్లు

ముంబై: ప్రపంచంలోని ప్రతీ దేశానికి ఆర్థిక వ్యవస్థ ఎంతో కీలకం. ఈ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా, సక్రమంగా ముందుకు వెళ్లాలంటే.. బ్యాంకింగ్ వ్యవస్థ పనితీరు ఎంతో బాగుండాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగ్గా ఉంటుంది. పెట్టుబడులు వస్తాయి.. ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు బ్యాంక్స్, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్స్ కార్యకలాపాలు స్తంభం వంటివే. ఎంతో నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందింది. దీనికితోడు మోసాలు కూడా అంతే స్థాయిలో పెరిగాయి. బ్యాంకింగ్ సేవలు ఒక్క రోజు నిలిచినా.. లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో జరిగే మోసాల పట్ల ఆర్బీఐతో పాటు సదరు బ్యాంకులు ఖాతాదారులకు ఎంత వివరిస్తున్నా.. ఎంత అప్రమత్తం చేసినా.. ఫలితం లేకుండా పోతున్నది. ప్రతీ రోజు ఏదో ఓ చోట ఇలాంటి భారీ మోసాలు జరుగుతూనే ఉన్నాయి.

లక్ష కంటే ఎక్కువ మోసపోయిన వారే అధికం

2021-22 ఆర్థిక సంవత్సరంలో.. చోటు చేసుకున్న బ్యాంకింగ్ మోసాల గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక విషయాలు వెల్లడించింది. సుమారు రూ.60,414 కోట్ల మేర బ్యాంకు మోసాలు జరిగినట్టు ఆర్బీఐ గుర్తించింది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వయంగా తన వార్షిక నివేదికలో వెల్లడించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం.. అంటే, 2020-21తో పోలిస్తే.. కాస్త తగ్గినట్టే కనిపిస్తున్నాయి. 1.38 ట్రిలియన్ల నుంచి రూ.60,414 కోట్లకు ఈ బ్యాంకింగ్ మోసాలు తగ్గాయని ఆర్బీఐ పేర్కొంది. లక్ష రూపాయలు అంతకంటే ఎక్కువ మొత్తానికి ఖాతాదారులు మోసపోయారని తెలిపింది. లక్ష రూపాయల కంటే తక్కువ మొత్తానికి మోసాలు జరగలేదని వివరించింది. అత్యధికంగా ప్రైవేటు బ్యాంకుల ద్వారానే మోసాలు సంభవించినట్టు తెలిపింది. ప్రైవేటు బ్యాంకుల్లోనే మోసాలు ఎక్కువుండగా.. జాతీయ బ్యాంకుల్లో అమౌంట్ రికార్డయ్యింది.

పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో లోన్ పోర్ట్ ఫోలియోల్లో ప్రధానంగా ఈ మోసాలు పెద్దఎత్తున సంభవించాయి. రుణాలను మంజూరు చేసే విషయంలో పెద్ద ఎత్తున మోసాలు వెలుగులోకొచ్చినట్టు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. అడ్వాన్సెస్ కేటగిరిలో ఇవి పెద్ద ఎత్తున సంభవించినట్టు పేర్కొంది. దీని విలువ సుమారు రూ.58,328 కోట్లుగా తేల్చింది. మిగిలినవి కార్డులు/ఇంటర్నెట్ మోసాలుగా రిజర్వ్‌బ్యాంక్ తేల్చింది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రైవేటు సెక్టార్ బ్యాంకుల్లో 5,334, పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో 3,078, భారత్‌లో కార్యకలాపాలను నిర్వహించే విదేశీ బ్యాంకుల ద్వారా 494, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు 155, పేమెంట్స్ బ్యాంకులు 30, ఆర్థిక సంస్థలు 10, స్థానికంగా పనిచేసే చిన్న తరహా బ్యాంకుల్లో 2 కేసులు నమోదయ్యాయి. ఇందులో ప్రైవేటు బ్యాంకుల్లో సంభవించిన మోసాల విలువ రూ.40,282 కోట్లు. పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో రూ.17,588 కోట్లు, ఆర్థిక సంస్థలు రూ.1305 కోట్లు, విదేశీ బ్యాంకులు రూ.1,206 కోట్లు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు రూ.30కోట్ల చొప్పున ఖాతాదారులు మోసపోయారు.

భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

- రోజంతా లాభాల్లో సూచీలు
- 632 పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్
- నిఫ్టీ 182 పాయింట్లు లాభం

ముంబై: స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ప్రారంభమై.. రోజంతా అదే ఒరవడిని కొనసాగించింది. చివరికి భారీ లాభాల్లో ముగిసింది. ఉదయం సూచీలు భారీ లాభాల్లో ప్రారంభమై.. మధ్యాహ్నం సమయానికి లాభాలు కాస్త తగ్గినప్పటికీ.. ఆ తరువాత మరింత జోరందుకున్నాయి. 400కు పైగా పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్.. ఓ సమయంలో 200 దిగువ పాయింట్ల లాభాలకు పడిపోయినప్పటికీ.. చివరికి మరింత పుంజుకుని 600 పాయింట్లకు ఎగబాకింది. సెన్సెక్స్ ఉదయం 54,671.50 పాయింట్ల వద్ద ప్రారంభమై.. 54,936.63 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 54,449.34 పాయింట్ల వద్ద కనిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ చివరికి 632.13 పాయింట్లు (1.17 శాతం) లాభపడి.. 54,884.66 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 182.30 పాయింట్లు (1.13 శాతం) పాయింట్లు ఎగిసి 16,352 పాయింట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీలు ఒక శాతానికి పైగా లాభాల్లో ముగిశాయి.

అంతర్జాతీయంగా సానుకూలం

అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలం గా ఉన్నాయి. ఇది ఆసియా సహా మన మార్కెట్లకు కలిసి వచ్చింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ జీవితకాల గరిష్టాలతో పోలిస్తే.. భారీగా క్షీణించింది. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆర్బీఐ తన వార్షిక నివేదికలో భారత్ వృద్ధిపై సానుకూల ప్రకటన చేసింది. ఇది ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ మినహామిగితా అన్ని రంగాలు లాభాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు టాప్ గెయినర్స్‌గా ఉన్నాయి.

ఎల్ఐసీ ఎం-క్యాప్‌లో క్షీణత

- రూ. 80,000 కోట్లుగా నమోదు
- లిస్టింగ్ తర్వాత రూ.38వేల కోట్లు
- లిస్టింగ్ నాటికి రూ.42,500 కోట్లు
- ఎల్ఐసీ షేర్ రూ.920 గరిష్టం.. రూ.801.55 కనిష్టం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొ రేషన్ (ఎల్ఐసీ) వ్యాల్యూ యేషన్ భారీగా పడిపోయింది. స్టాక్ మార్కె ట్‌లో వచ్చినప్పటి నుంచి సుమారు రూ.80,000 కోట్లు పోగొట్టుకుంది. మే 12న స్టాక్ మార్కెట్లోకి ఎల్ఐసీ లిస్టింగ్‌కు వచ్చింది. ఆ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ.42,500 కోట్లు తగ్గిపోయాయి. ఆ తరువాత నుంచి మరో రూ.38,000 కోట్లు నష్టపోయింది. ఎల్ఐసీ ఇష్యూ ప్రైస్ రూ.949 ఉన్న సమయంలో.. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,00,242 కోట్లు. స్టాక్ మార్కెట్‌లోకి లిస్ట్ అయిన తరువాత.. రూ.42,500 కోట్లు కోల్పోయి.. రూ.5,57,675 కోట్లుగా నమోదైంది. శుక్రవారం మార్కెట్ ముగిసే సమయానికి ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,19,630 కోట్లుగా నమోదైంది. ఇష్యూ ప్రైస్ నుంచి రూ.80,600 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తగ్గింది. డిస్కౌంట్ లిస్టింగ్ ప్రైస్ భారం రూ.38,045 కోట్లుగా ఉండింది. శుక్రవారం మార్కెట్లు ముగిసే సమయానికి ఎల్ఐసీ షేర్ విలువ రూ.821.55గా నమోదైంది.

గౌతమ్ అదానీ బిగ్ డీల్

జనరల్ ఎయిరో నాటిక్స్‌లో ఎంట్రీ
50శాతం వాటా కొనుగోలు
జులై నాటికి పూర్తికానున్న డీల్

ముంబై : అదానీ ఎంటర్‌ప్రైజెస్ సబ్సిడరీ సంస్థ అయిన అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీ కీలక ప్రకటన చేసింది. బెంగళూరుకు చెందిన కమర్షియల్ డ్రోన్ మేకర్ జనరల్ ఎయిరోనాటిక్స్‌లో 50 శాతం వాటాను దక్కించుకున్నట్టు, దీనికి సంబంధించిన డీల్ ప్రక్రియ కూడా పూర్తయినట్టు వివరించింది. ఈ కంపెనీ.. తన మిలిటరీ డ్రోన్స్, ఏఐ/ఎంఎల్ సామర్థ్యాలను ఉపయోగించు కుం టుంది. దేశీయ వ్యవసాయ రంగానికి పరిష్కారాలను అందించడానికి జనరల్ ఏరోనాటిక్స్‌తో కలిసి పని చేస్తుంది. జన రల్ ఏయి రోనాటిక్స్ అనేది.. వ్యవసాయ రంగంలోకి కీలక మైన సేవలు అందిస్తుంది. కృత్రిమ మేధస్సు, విశ్లేషణలను ఉపయోగించి పంట రక్షణ సేవలు, పంట ఆరోగ్యం, కచ్చితత్వం, వ్యవ సా యం, దిగు బడి పర్యవేక్షణ కోసం రోబోటిక్ డ్రోన్‌లు, డ్రో న్ ఆధారిత పరిష్కారాలను అందించే అ గ్రి సొల్యూ షన్ ప్రొవైడర్. ఇది 2016లో విలీనం చేయబడింది. దేశీయ వ్యవసాయ రంగానికి ఎండ్ టు ఎండ్ పరిష్కారాలను అందించడానికి జనరల్ ఏరో నాటిక్స్‌తో కలిసి పని చేస్తుందని కంపెనీ తన ఫై లింగ్స్‌లో తెలిపింది. ఈ డీల్ క్లోజ్ చేసేందుకు చివరి గడువు జులై 31, 2022గా నిర్ణయించినట్టు తెలుస్తున్న ది. దేశీయ డ్రోన్ పరిశ్రమలో పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇన్వెస్టర్లను ప్రధాని మోడీ ఆహ్వానించిన తరుణంలో ఈ కొనుగోలు జరగడం విశేషం. భవిష్యత్తులో డ్రోన్లవినియోగంలో మరిన్ని ప్రయోగాలు జరగాలని ఆశిస్తు న్నట్టు మోడీ డ్రోన్ మహోత్సవ్‌లో ప్రకటించారు.

నదిలో పడ్డ ఆర్మీ బస్సు
7గురు జవాన్ల దుర్మరణం

- లడక్‌లో విషాదం...
- ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- 19 మందికి గాయాలు

శ్రీనగర్: సైనికులతో వెడుతున్న వాహనం అదుపుతప్పి నదిలో పడిపోయిన దుర్ఘటనలో ఏడుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో 19మంది తీవ్రంగా గాయపడ్డారు. లడఖ్ ప్రాంతంలోని పర్తాపూర్ కేంద్రం నుంచి హనీఫ్ ప్రాంతానికి 26మంది సైనికులతో వెడు తూండగా వాహనం పట్టుతప్పి పక్కనే ఉన్నషియోక్ నదిలోకి జారిపోయింది. దాదాపు 60 అడుగుల ఎత్తునుంచి దిగువకు పడిపోవడంతో అందులోని సైనికుల్లో ఏడుగురు మరణించారు. మిగిలిన అంద రూ తీవ్రంగా గాయపడ్డారు. థోయిస్ ప్రాంతానికి 25 కి.మి దూరంలో శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే సహాయక కార్యక్రమాలను చేపట్టి సైనికు లందరినీ పర్తాపూర్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మరణించారని, మిగతా అందరికీ తీవ్ర గాయాలయ్యాయని, విషమంగా ఉన్నవారిని అత్యవసర చికిత్స కోసం వెస్టన్ కమాండ్ కు ప్రత్యేక విమానంలో తరలిస్తామని సైన్యం ప్రకటించింది.

డోన్‌బాస్‌లో నరమేధం!

కీవ్: తూర్పు ఉక్రెయిన్‌లోని డోన్‌బాస్ ప్రాంతంలోని అనేక పట్టణాలు, పల్లెల్లో రష్యా నరమేధానికి పాల్ప డుతోందని, సాధారణ పౌరులు, నివాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడుతోందని, ఫలితంగా భారీ ప్రాణ నష్టం సంభవిస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఐరాస జినోసైడ్ కన్వెన్షన్‌కు విరుద్ధంగా పుతిన్ సేనలు అకృత్యాలకు పాల్ప డుతున్నాయని ఆరోపించారు. రష్యాను సమర్థంగా తిప్పికొట్టడానికి అత్యాధునిక భారీ ఆయుధాలు అవ సరమని, అమెరికా, పశ్చిమ దేశాలు తమకు రాకెట్ లాంచింగ్ వ్యవస్థలను అందించాలని కోరారు. ప్రజల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. తూర్పు ఉక్రెయిన్‌లోని జోరియా, లిమన్, మరింకా, పోస్నా, మరింక, సివిరోడోనెట్స్క్, లిసిచాన్స్క్ వంటి పట్టణాలపై రష్యా విరుచుకు పడోందని, అన్ని యుద్ధ నియమాలను ఉద్దేశించి దాడులు చేస్తోందని ఆరోపించారు. మరియపోల్, వోల్నోవ్‌ఖా పట్టణాల్లో మాదిరిగా గ్రామాలకు గ్రామా లను శిథిలాల గుట్టలుగా మార్చేస్తోందని, ఉక్రెయిన్ పౌరులను తరిమేస్తోందన్నారు. రష్యా యుద్ధంపై ఐరోపా దేశాలు మీనమేషాల లెక్కపెడుతున్నాయని, ఆరవ దఫా ప్యాకేజీ అందించడంలో కాలయాపన చేస్తున్నాయని, రష్యా విషయంలో ఆటలాపి తమకు మరింత సాయం అందించాలని కోరారు. అత్యంత అధునాతన, భారీ ఆయుధాలు తక్షణం సరఫరా చేయా లని, అవి అందితే రష్యాను తరిమికొట్టగలమని విదే శాంగ మంత్రి దిమిత్రో కులేబా శుక్రవారంనాడు పేర్కొ న్నారు. అంతకుముందు ఆయన జర్మనీతో ఆయుధ సరఫరాపై సంప్రదింపులు జరిపారు. కాగా తూర్పు ఉక్రెయిన్‌లో కీలక నగరమైన సీవీరోడోనెట్స్క్‌ను స్వాధీనం చేసుకునేందుకు రష్యా సేనలువిశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇతర ప్రాంతాలనుంచి అదనపు బలగాలు ఇక్కడకు చేరుకున్నాయి. నగరానికి విద్యుత్ సరఫరాను నిలిపివేశాయి. అనేక భవంతులపై క్షిపణులతో నేలమట్టం చేశాయి. రష్యా దాడుల్లో కనీసం 1500 మరణించారని గవర్నర్ ఒలెక్జాండర్ స్ట్రియుక్ ప్రకటించారు. నగరంలోని 60 శాతం భవ నాలు నేలమట్టమయ్యాయని, ప్రస్తుతం 15వేలమంది పౌరులు మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. డోన్‌బాస్ రీజియన్‌లోని సీవిరోడోనెట్స్క్ నగరం మాత్రమే ఉక్రెయిన్ చేతుల్లో ఉంది. మిగతా ప్రాంతం అంతా దాదాపు రష్యా స్వాధీనం చేసుకుంది. దాంతో దీనిని కూడా స్వాధీనం చేసుకుని పూర్తిగా ఆ ప్రాంతంతో ఉక్రెయిన్‌కు సంబంధాలు లేకుండా చేయాలని రష్యా దాడులు ముమ్మరం చేసింది. కాగా తూర్పు ఉక్రెయిన్ లో రష్యా నరమేధానికి పాల్పడుతూండటం వాస్తవ మేనని అంతర్జాతీయ న్యాయనిపుణులు, మానవ హక్కుల ఉద్యమ ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ మేర కు రష్యా అకృత్యాలను వివరిస్తూ శుక్రవారం నివేదిక విడుదల చేశారు.

కాగా లిమన్ పట్టణాన్ని శుక్ర వారంనాడు రష్యా సేనలు స్వాధీనం చేసుకున్నాయి. ఇదే ప్రాంతంలోని లుగాన్స్క్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకునేందుకు రష్యా సేనలు తహ తహలాడు తున్నాయి. ఫిరంగి దళాలతోను, వైమానిక దాడులతోను విధ్వంసం సృష్టిస్తున్నాయి. ద్నిప్రో పట్టణంలో శుక్రవారం రష్యా వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో కనీసం పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో పట్టణం రొస్తోవ్‌లోని ఉక్రేనియన్ నేషనల్ గార్డ్ స్థావరాన్ని రష్యా క్షిపణులతో ధ్వంసం చేసింది.